



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 7 అక్టోబర్ 2025 పేజీలు 11




ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల, ఆర్ఓల, ఏఆర్ఓల
## పాత్ర కీలకం

- అధికారులు సమన్వయంగా పనిచేయాలి
- ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వర్తించాలి
- కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(అక్టోబర్ 06) : ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయంగా పని చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబందించి, రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమనిబంధనల పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్

మిగతా 2లో

# హై'వే'కు తొలుగుతున్న అడ్డంకులు


హైవే రోడ్డుకు ఇరువైపులా ఉన్న మర్రి చెట్లు ఇవే

### ఎన్ హెచ్-163

- రోడ్డు విస్తరణను రీ డిజైన్
- 765 మర్రి చెట్లను రక్షించేలా అలైన్‌మెంట్ మార్పు
- 150 వృక్షాలు రీ లొకేట్
- ఎన్జీటీకీ రిపోర్టు సమర్పించిన
- ఎన్‌హెచ్ ఏఐ అధికారులు
- స్టే వెకేట్ కాగానే ప్రారంభం కానున్న పనులు
- ఇప్పటికే భూ సేకరణ పూర్తి

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) : టీఎస్పీఏ జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు (ఎన్హెచ్163) నిర్మించనున్న 4 లైన్ల రహదారి పనులకు త్వరలోనే మోక్షం కలగనుంది. అడుగడుగునా ఏర్పడుతున్న అవాంతరాల నుంచి బయటపడనుంది. హైవే పనులకు ఏర్పడిన అడ్డం కులు మెల్లి మెల్లిగా తొలుగుతున్నాయి. రోడ్డు విస్తరణలో.. చెట్లు తొలగింపులో కోర్టు కేసుతో పనులు ముందుకు ఆగాయి. దీంతో నాలు గేళ్లలో. సుమారు 800 రోడ్డు ప్రమాదా లు జరిగి ఎంతో మంది మృతి చెందా రు. సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ సొంత నియోజకవర్గాలకు వెళ్లే రోడ్డు ఇదే కావడం, మరో వైపు ఈ దారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతుం డడంతో ఈ సమస్యను సీరియస్‌గా తీసుకున్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్హెచ్ ఏఐ అధికారుల సమక్షంలో 'సేవ్ బనియన్స్ సంస్థకు చెందిన పర్యావరణ వేత్తలతో పలుమార్లు చర్చలు జరిపారు. 765 చెట్లు కాపాడుతామని, 150 చెట్లు మాత్రమే రీ లొకేట్ చేస్తామని హామీ ఇవ్వడంతో వాళ్ళు కేసు విత్ డ్రా చేసేందుకు అంగీకరించారు. 80 శాతం చెట్లను పూర్తి స్థాయిలో కాపాడేలా 20 శాతం చెట్లను రీ లొకేట్ చేసేలా అలైన్ మెంట్లో మార్పులు చేశారు. ఈ మేరకు అలైన్ మెంట్‌లో మార్పులకు సంబంధించిన పూర్తి స్థాయి

మిగతా 2లో

### హైవే రోడ్డుకు మోక్షం
**దేవర వెంకట్రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చేవెళ్ల.**



టీఎస్పీఏ జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు నిర్మించనున్న 4 లైన్ల రహదారి పనులకు త్వరలోనే మోక్షం కలగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవ తీసుకుని పర్యావేత్తలతో పలు మార్లు. చర్చలు జరిపారు. ఈ చర్చలు చివరకు సఫలమయ్యాయి. త్వర లోనే హైవే పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే బైపాస్ పనులు శర వేగంగా కొనసాగుతున్నాయి. అప్పా జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు రోడ్డు నిర్మాణం చేపడుతే. వికారాబాద్, రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్ద సమస్య తీరనుంది.

### ఎన్ హెచ్-163 రహదారి వివరాలు..

- రహదారి పొడవు : 46 కిలో మీటర్లు
- సేకరిస్తున్న భూమి 145.42 హెక్టార్లు
- నిర్మాణ వ్యయం రూ.928.41 కోట్లు
- ఆండర్పాసులు : 18
- బైపాసులు : 02
- శంకుస్థాపన తేది : 28-04-2022

**శంఖుస్థాపన చేసిన మంత్రి కేంద్ర రోడ్డు రవాణాశాఖ, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ.**

## ఎన్నికల వ్యవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా అందరి చూపు హైకోర్టు పైనే




- రేపే హై-కోర్టులో రిజర్వేషన్ల కేసు విచారణ.
- ఇదే కేసు సుప్రీం కోర్టులో "డిస్మిస్" కావడంతో సర్కార్‌కు ఊరట కలిగినా మిగతా వారిలో ఉత్కంఠత.
- రేపటి తీర్పుతో గుండెల్లో గుబులు పుడుతుంది అంటున్న పోటీలో ఉండే అభ్యర్థులు.
- 42 శాతంతో బీసీలల్లో జోష్,పెద్ద కాపుల్లో రాజకీయ అలజడి.

వివరాలు 2లో

### షెడ్యూల్ ప్రకారమే స్థానిక ఎన్నికలు జరుగునో..!

★ఈనెల 8న హైకోర్టు తీర్పుపై ఆధారపడ్డ 42%బీసి రిజర్వేషన్ల పెంపు అంశం

★జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఇప్పటికే రిజర్వేషన్లు ప్రకటించిన ఎన్నికల సంఘం

★హైకోర్టులో బీసి రిజర్వేషన్ల అంశం విచారణలో ఉన్న కారణంగా ఈసి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం స్థానిక ఎన్నికలు జరుగుతాయా అన్న ఉత్కంఠలో ఆశావాహులు, ప్రజలు

వివరాలు 2లో

## ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలీసు అధికారులు, ఎంపీడీవోలు, ఎన్నికల నోడల్ అధికారులు, అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలను నోడల్ అధికారులు, పోలింగ్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల



ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా

మిగతా 2లో

## ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల, ఆర్ఓల, ఎఆర్ఓల
# పాత్ర కీలకం



**మొదటిపేజీ తరువాయి...** కలెక్టర్ హర్ష్ చౌదరిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత, రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్‌కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ కీలకమైనదని అన్నారు. అదనపు కలెక్టర్ నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ ,డి ఆర్ ఓ మంగీలాల్, ఆర్‌డిఓ వాసు చంద్ర, ఆర్అండ్‌బిఇఇ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు మండల స్పెషల్ ఆఫీసర్లు, మండలస్థాయి మాస్టర్ ట్రైనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# హై'వే'కు తొలుగుతున్న అడ్డంకులు

**మొదటిపేజీ తరువాయి...**

రిపోర్టును ఎన్జీటీకి సమర్పించారు. ఏడాదిన్నర లోగా రోడ్డు నిర్మాణం. పూర్తి చేసేలా ఎన్హెచ్ఎఐ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**చర్చలు సఫలం..**

ప్రభుత్వ పెద్దలు ఎన్హెచ్ఎఐ అధికారుల సమక్షంలో సేవ్‌బనియన్స్ సంస్థకు చెందిన పర్యవరణ వేత్తలతో చర్చలు జరిపారు. 765 చెట్లు కాపాడుతామని, 150 చెట్లు మాత్రమే రీ లొకేట్ చేస్తామని హామి ఇవ్వడంతో కేసు విత్‌డ్రా చేసుకునేందుకు అం గీకరించారు, ఈ మేరకు అలైన్ మెంట్లో మార్పులకు సంబంధించి పూర్తి రిపోర్టును ఎన్జీటీకి సమర్పించారు. ఈ రోడ్డును. రెండు వైపులా కలిపి 60 మీటర్లకు విస్తరించాల్సి ఉండగా.. సెంట్రల్ మీడియన్ స్థలాన్ని 5 మీటర్లుగా నిర్ణయించారు. ప్రసు బితం డిజైన్ మార్చి తొలుత మీటర్లుగా ప్రతిపాదించిన సెంట్రల్ మీడియన్ను ఇప్పుడు 1.5 మీటర్లకు తగ్గించారు. ఈ మూడున్నర మీటర్ల భాగాన్ని ప్రధాన కలిపి వృక్షాలకు చేరువ వరకు రోడ్డును విస్తరిస్తారు. వృక్షాల ఆవల మరో వైపు రోడ్డు నిర్మిస్తారు. అంటే ప్రధాన రోడ్డుకు మధ్యలో వృక్షాలుంటాయి. వాహనాలకు ఇబ్బందిగా మారే కొమ్మలను తొలగిస్తారు. 150 వృ కాలు మాత్రం ఈ డిజైన్కు అనుకూలంగా లేకపోవడంతో వాటని వేర్లతో సహా తొలగించి శాస్త్రీయ పద్ధతిలో పక్కన నాటుతారు. ఈ వృక్షాలకు ఇప్పటికే రెడ్ మార్క్ వేశారు. రీ డిజైన్ ద్వారా చెట్లు సేఫ్ అవడమే కాదు.. రోడ్డు వంకరలు లేకుం డా సుగమంగా మారనుంది. ఈనెలాఖరులోగా గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని, వచ్చే నెలలో పనులు ప్రారంభించనున్నట్లు. ఏడాదిన్నరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కానున్నట్లు ఎన్హెచ్ఎఐ పీడీ నాగేశ్వరరావు తెలి పారు.

**గడ్కారి శంకుస్థాపన చేసి..**

2022 ఏప్రిల్ 29న కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ 12 జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శం కు స్థాపన, జాతికి అంకితం చేశారు. అందులో భాగంగా ఎన్హెచ్-163 హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (టీఎస్పీఏ జంక్షన్) నుంచి మన్నెగడ వరకు 4 వరసల రహదారి నిర్మించాల్సి ఉంది. 46 కిలో మీటర్లు పొడవు, రూ.928.41 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనుల కాంట్రాక్ట్ను సాగునీటి ప్రాజెక్టులు ఇతర నిర్మాణ రంగంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన మెఘా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ సంస్థ చేజిక్కించుకుంది. రోడ్డు విస్తరణ పనుల కోసం 145.42 హెక్టార్లు సేకరించాల్సి ఉండగా ఇప్పటి వరకు వంద శాతం భూసేకరణ పూర్తి చేశారు. రోడ్డు కోసం భూమిని కోల్పోయిన బాధితులకు పరిహారం జమ చేశారు.

**కొనసాగుతున్న బైపాస్ పనులు..**

మర్రి చెట్ల కారణంగా హైవే పనులు నిలిచిపోగా అండర్ పాస్ పనులు మాత్రం కొనసాగుతున్నాయి. 46 కిలో మీటర్ల పరిధిలో 18 అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. చేవెళ్ల, మొయినాబాద్ ప్రాంతాల్లో బైపాస్ పనులు కొనసాగుతున్నారు. 3. మొయినాబాద్ వద్ద 4.35 కిలో మీటర్ల మేర, చేవెళ్ల వద్ద 6.35 కిలో మీటర్ల మేర బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. బైపాస్ మధ్యలో ఆండర్పాస్ లు నిర్మిస్తున్నారు. నాలుగు లైన్ల రహదారిగా విస్తరణలో భాగంగా పూడూరు మండలం చిట్టంపల్లి వద్ద టోల్ ప్లాజా.. ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

## ఎన్నికల వ్యవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా అందరి చూపు హైకోర్టు పైనే

తాండూరు ,మేజర్ న్యూస్(అక్టోబర్ 06):స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారంతో వారం రోజుల నుండి గుబులు గుబులుగా ఉండి ఇప్పుడు అందరిలో మరింత తీవ్ర ఉత్కంఠత నెలకొంది.రేపు బుధవారం నాడు 8వ తేదీన హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసు విచారణ ఉండడం తో రాష్ట్ర వ్యాప్తంగా అందరి చూపు హైకోర్టు పైననే ఉంది.హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో అని రాష్ట్ర పెద్దల తోపాటు అన్నీ రాజకీయ పార్టీలు, పోటీలో ఉండబోయే అభ్యర్థులగుండెల్లో గుబులు నెలకొంది అని చెప్పవచ్చు.రిజర్వేషన్ లు ఖారారు కావడం,ఎన్నికల షెడ్యూల్ జారీ కావడంతో రాజకీయల్లో తీవ్ర సందడి నెలకొంది.తీరా రిజర్వేషన్ల వ్యవహారం కోర్టు బంతిలో ఉండడం తో బ్రేక్ పడ్డట్ల ఐనది. షెడ్యూల్ వచ్చిన తర్వాత కూడా కొందరు మళ్ళీ సుప్రీంకోర్టు లో రిట్ వేయడం, సుప్రీం కోర్టు నిన్న సోమవారం నాడు ఆ పిటిషన్ ను డిస్మిస్ చేసి హైకోర్టు కు వెళ్ళమని పిటిషన్ దారునికి సూచన చేసింది. దింతో తెలంగాణ రాష్ట్ర సర్కార్ కు కొద్ది మేరకు ఊరట కల్గిన రేపటి హైకోర్టు తీర్పుఎలా ఉంటుందో అని గుబులు మొదలైంది సుప్రీం లో కేసు డిస్మిస్ కావడం రేపు హైకోర్టు లో విచారణ ఎలా సాగుతుందో అని అందరిలో నెలకొన్న గుబులు. 42శాతం బీసీ రిజర్వేషన్ లతో లోకల్ బాడీ ఎన్నికలు జరుగాలి అని బీసీ లు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తుండగా రిజర్వేషన్ ల పెంపు మెజార్టీ పెద్ద కాపులకు ఇష్టం లేదు అని పలువురు బీసీ సంఘాల నేతలు పేర్కొన్నారు.కోర్టులో ఏదైనా ఇబ్బందులు వస్తే పార్టీ పరంగా 42శాతం బీసీలకు అమలు చేస్తాం అని.ఇదే పద్ధతిని మిగితా పార్టీలు కూడా ముందుకు రావాల్సి ఉంటుంది అని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డితో సన్నితంగా ఉండే ఒక్క మంత్రి సూర్యప్రతి నిధితో సోమవారం సాయంత్రం పేర్కొన్నారు.ఏది ఏమైనా రేపటి హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో అని అందరిలో ఎంతో ఆసక్తి నెలకొని ఉంది.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాల న్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. మండల స్థాయి ఎన్నికల అధికారులు టీంగా ఏర్పడి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

***అనుమతి పొందాల్సిందే..***

రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సభలు, ర్యాలీలు సమావేశాల కోసం అనుమతి పొందాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించాలని, నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని పేర్కొన్నారు. సరైన అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫ్లయింగ్ సర్వేలెన్స టీం, స్టాటిస్టిక్ సర్వేలెన్స్ టీంలు, ఆయా టీంలలో పోలీసు శాఖ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.

***ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలి : అదనపు కలెక్టర్ శ్రీనివాస్***

ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రతి అంశంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాటెట్ పేపర్ వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక సారించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.

***త్వరలో సమస్యాత్మక గ్రామాల గుర్తింపు : డీసీపీ సునితారెడ్డి***

త్వరలోనే సమస్యాత్మక గ్రామాలను గుర్తించి తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని డీసీపీ సునితారెడ్డి అన్నారు. పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో అదను కలెక్టర్ చంద్రారెడ్డి, సైబరాబాద్ పోలీసుశాఖ అదనపు డీసీపీలు, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఎక్సైజ్‌శాఖ సూపరిండెంట్లు కృష్ణ ప్రియ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపిడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారమే స్థానిక ఎన్నికలు జరుగునో..!

- ★ఈనెల 8న హైకోర్టు తీర్పుపై ఆధారపడ్డ 42%బీసి రిజర్వేషన్ల పెంపు అంశం
- ★జడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఇప్పటికే రిజర్వేషన్లు ప్రకటించిన ఎన్నికల సంఘం
- ★హైకోర్టులో బీసి రిజర్వేషన్ల అంశం విచారణలో ఉన్న కారణంగా ఈసి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం స్థానిక ఎన్నికలు జరుగుతాయా అన్న ఉత్కంఠలో ఆశావాహులు, ప్రజలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06): మాడ్గుల మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో ఏనోటా విన్నా స్థానిక ఎన్నికల నిర్వాహణ గురించే చర్చ జరుగుతోంది. తెలంగాణలో తొలిదశ స్థానిక ఎన్నికల నిర్వాహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఈనెల 9న నోటిఫికేషన్ జారీచేయనుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసి రిజర్వేషన్లను 42శాతంకు పెంచుతూ తెచ్చిన జీవో 9పై కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో అట్టి పిటీషన్‌పై ఈనెల విచారణ చేపట్టనుంది. అయితే అసెంబ్లి ఎన్నికలకు ముందు బీసి రిజర్వేషన్లను 42శాతం పెంచుతామన్న హామి మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అట్టి హామిని అమలుచేయడానికి శాయశక్తులా కృషిచేస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో తీర్మాణం చేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపడంతో పాటు కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర ముఖ్యనేతలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేసిన విషయం విధితమే. అయినప్పటికి బీసి రిజర్వేషన్ల పెంపు పట్ల అటు రాష్ట్రపతి నుండి ఎలాంటి ఆమోదం లభించకపోవడంతో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్ ఆమోదానికి పంపినప్పటికి ఇటు గవర్నర్ నుండి కూడ ఎలాంటి ఆమోదం లభించలేదు. అయినప్పటికి ఎన్నికలకు ముందు బీసిలకు ఇచ్చిన హామి మేరకు స్థానిక ఎన్నికల్లో బీసి రిజర్వేషన్లను 42శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9ను తెచ్చింది. ఈ జీవో మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలంగాణలో జిల్లాపరిషత్, మండల పరిషత్‌లతో పాటు జడ్‌పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతిల సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయగా ఈనెల తొలిదశ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్‌ను సైతం వెలువరించాల్సి ఉంది. ఇదిలా ఉండగా బీసి రిజర్వేషన్ల పెంపుపై ఈనెల 8న హైకోర్టు ఉత్తర్వులు ఏవిధంగా వుంటాయనేదానిపై సర్వత్రా ఉత్కంఠగా మారింది. రిజర్వేషన్లు 50శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలోనే రాష్ట్రపతి, గవర్నర్‌ల నుండి ఎలాంటి ఆమోదం లభించలేదని, రిజర్వేషన్ల పెంపు పట్ల సుప్రీంకోర్టు తీర్పును హైకోర్టు ధర్మాసనం దిక్కరించే అవకాశమే లేనందున రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం స్థానిక ఎన్నికలు లేనట్లేనని కొందరు పేర్కొంటున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం బీసి రిజర్వేషన్ల పెంపుపట్ల చిత్తశుద్ధితో ముందుకు సాగిందని, ఈనెల8న హైకోర్టు ఉత్తర్వులు బీసి రిజర్వేషన్ల పెంపును సమ్మతిస్తే బీసిలందరికి మేలు చేకూరుతుందని మరికొందరు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా మాడ్గుల మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో ఏనోటా విన్నా స్థానిక ఎన్నికల గురించే సాగుతుండగా బీసి రిజర్వేషన్ల పెంపు పట్ల ఈనెల 8న హైకోర్టు తీర్పు కొరకు స్థానిక ఎన్నికల బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహులు, ఆయా పార్టీల నాయకులతో పాటు ప్రజలంతా ఉత్కంఠతతో వేచి వున్నారు.

# మేడ్చల్ ఐటీఐ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**● బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలను ఢీకొట్టిన భారీ లారీ భార్య మృతి, భర్త పరిస్థితి విషమం**

మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 6):

మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి మరోసారి రక్తసిక్తమైంది. ఐటీఐ సమీపంలో భార్యాభర్తలు ప్రయాణిస్తున్న బైక్‌ను వేగంగా దూసుకొచ్చిన భారీ లారీ ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అత్వెల్లి గ్రామానికి చెందిన శ్రీను (35), ఆయన భార్య కళావతి బైక్‌పై వెళ్తుండగా, కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. బలమైన ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వారు రోడ్డుపై పడిపోయారు. అనంతరం లారీ వెనుక చక్రాలు వారిపై నుంచి వెళ్లడంతో కళావతి అక్కడికక్కడే మృతి చెందింది.

భార్యను కోల్పోయిన శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి అతడిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




ప్రమాద తీవ్రతను చూసి అక్కడికక్కడే ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విస్తరణ పనులు నత్తనడకన ప్రమాదాలకు కారణం:

మేడ్చల్ పట్టణం గుండా సుమారు మూడు కిలోమీటర్ల మేర సాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులు చాలా కాలంగా నత్తనడకన సాగుతున్నాయి. పనులు ఆలస్యం కావడం వల్ల ఈ మార్గంలో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. వర్షాల కారణంగా రహదారి మొత్తం గుంతల మయంగా మారి, వాహనదారులకు ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడింది. ఒక వైపు సీసీ రోడ్డు పనులు, మరో వైపు తవ్వకాలు ఉండడంతో రోడ్డు పూర్తిగా అసమతుల్యంగా మారింది. స్థానికులు మాట్లాడుతూ, "ప్రతిరోజూ ఏదో ఒక ప్రమాదం జరుగుతోంది. రహదారి పనులు వేగంగా పూర్తి చేయకపోతే మరిన్ని ప్రాణాలు బలవుతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

# నాగారం మున్సిపల్ కమిషనర్ రూటే సపరేటు

**● అక్రమ నిర్మాణం ఏదైనా.. కమిషనర్ మౌనం ● రాంపల్లి-చర్లపల్లి రహదారి వెంబడి రెసిడెన్షియల్ ఏరియాలో విచ్చలవిడిగా ఇండస్ట్రియల్ షెడ్లు ● రాంపల్లి దాయారలో దర్జాగా ప్రభుత్వ భూమిలో సిసి రోడ్లు అదే అదునుగా అక్రమార్కుల షెడ్లు ● అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం కలెక్టర్ జోక్యం అవసరం**

**కీసర, మేజర్ న్యూస్, (అక్టోబర్ 6):**

నాగారం మున్సిపాలిటిలో అక్రమార్కులకు కళ్లెం వేసేవారే కరువయ్యారు. ప్రభుత్వ భూములు కబ్జాలు అవుతున్న, అక్రమంగా షెడ్లు వేస్తున్న, మున్సిపల్ ఆదాయంకు కోట్లలో అక్రమార్కులు నష్టం చేస్తున్న కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది కార్యాలయం నుండి అడుగు బయట పెట్టడం లేదంటే వారికి ఎంతటి కెమిట్మెంట్ ఉందో ఇట్లే అర్థం చేసుకోవచ్చు. నాగారం మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో 100రోజుల ప్రణాళిక కార్యక్రమం కింద నిత్యం మున్సిపల్ అధికార యంత్రంగం తిరిగిన ఒక్క అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోలేకపోయిందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. రాంపల్లి రెవెన్యూ పరిధిలోని రాంపల్లి%-%చర్లపల్లి ప్రధాన రహదారి ప్రక్కన కాలనీలలో అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. నివాస ప్రాంతంగా ఉన్న కాలనీల్లో ఇండస్ట్రియల్ షెడ్లు నిర్మాణం జరుగుతుండగా, సంబంధిత అధికారులు కనీసం పరిశీలనకైనా ముందుకురావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రాంపల్లి దాయర గ్రామం రెవెన్యూ పరిధిలో కూడా



రాంపల్లి దాయర రెవెన్యూలో ఇండస్ట్రీయల్ షెడ్

పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ షెడ్ నిర్మాణం సాగుతుండగా, అదే గ్రామంలోని "జేఎన్ఎన్ యూఆర్ఎం" కాలనీ భూమిని కబ్జా చేసి, ఆ స్థలం నుంచి ఇండస్ట్రీలోకి దర్జాగా రహదారి వేసుకున్నట్లు స్థానికులు వెల్లడించారు.




అంతేకాదు, ప్రక్కనే ఉన్న కొంతమంది వ్యక్తులు కూడా "కబ్జా దారులకంటే మేమేం తక్కువ?" అన్నట్లుగా చిన్న షెడ్లు, గదులు నిర్మించుకుంటూ భూములను ఆక్రమిస్తున్నారు.

స్థానికులు చెబుతున్నదేమిటంటే "మున్సిపల్ అధికారులు వీటిని బహిరంగంగా చూస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. కమిషనర్ ఫోన్ లేపడం లేదు. టౌన్ ప్లానింగ్ అధికారి కార్యాలయానికి రెండు మూడు రోజులకొకసారి వస్తారు. ఎప్పుడొస్తారో, ఎప్పుడుపోతారో ఎవరికీ తెలియదు" అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విధంగా అధికారుల నిర్లక్ష్యం వల్ల నాగారం మున్సిపల్ పరిధి అక్రమ నిర్మాణాల హబ్‌గా మారిపోయిందని,మున్సిపల్ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతుందని మున్సిపల్ ప్రజలు పేర్కొంటున్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్త ఈ వ్యవహారంలో తక్షణం జోక్యం చేసుకుని, అక్రమ నిర్మాణాలు, భూమి కబ్జాలు, అక్రమ రహదారి నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని, అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

**: ప్రజల ఆవేదన**

> "ఇంటి పక్కనే షెడ్లు నిర్మిస్తున్నారు. కాలనీలోకి లారీలు, ట్రక్కులు వస్తున్నాయి. రాత్రింబగళ్లు శబ్ధాలతో ఇబ్బంది పడుతున్నాం. మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు."

> నాగారం మున్సిపల్ వివిధ కాలనీ వాసులు.


జెఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ స్థలం కబ్జా చేసి రోడ్డు


రాంపల్లి నుంచి చర్లపల్లికి వెళ్లే రహదారి ప్రక్కన కాలనీలో అక్రమ షెడ్ నిర్మాణం

## మేడ్చల్ ప్రభుత్వ భూమి కాపాడాలంటూ సీపీఎం వినతి

**● సర్వే నంబర్ 145లో 2.29 గుంటల స్థలంపై కబ్జా ప్రయత్నం అదనపు కలెక్టర్ జోక్యం, సర్వే ఆదేశాలు**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 6):**



మేడ్చల్ పట్టణంలోని సర్వే నంబర్ 145లో ఉన్న 2.29 గుంటల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించి వెంటనే స్పందించారు.

సీపీఎం మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ,.. "మేడ్చల్ గ్రామంలోని సర్వే నంబర్ 145లో ప్రభుత్వ స్థలం ఉంది. అయితే కొంతమంది దాన్ని కబ్జా చేసి, అమాయక ప్రజలకు 200-300 గజాలుగా విభజించి అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ఆ భూమిని రక్షించి, కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేము కోరాము" అని తెలిపారు. ఆయన వివరించినదేమిటంటే,.. గతంలో ఉన్న ఎమ్మార్వో ఆ స్థలాన్ని సర్వే చేయించి, బౌండరీలు ఏర్పాటు చేసి 'ప్రభుత్వ స్థలం' అని రెండు బోర్డులు పెట్టారు. ప్రస్తుతం ఒక బోర్డు మాత్రమే మిగిలి ఉందని, కాబట్టి కొత్త బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఫెన్సింగ్ చేయాల్సిన అవసరం ఉందని నరేష్ వివరించారు. ఇదే సమయంలో ఆ భూమిని కొంతమంది చదును చేసి, గజాల వారీగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ స్థలాన్ని ప్రజా అవసరాల కోసం ఉంచాలని, ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెర నుండి కాపాడాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ వినతిపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్ చేసి సర్వే చేయాలని, బౌండరీలు ఏర్పాటు చేయాలని, ఫెన్సింగ్ ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,.. "ప్రభుత్వ స్థలాలు ఎవరు కబ్జా చేసినా వదిలేది లేదు. ఎవరు ఆక్రమించినా వెంటనే మా దృష్టికి తీసుకురావాలి. ఈ స్థలాన్ని ప్రభుత్వం భవిష్యత్ అవసరాల కోసం ఉపయోగిస్తారు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొమురయ్య, పూజ, రమేష్, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తుండగా, అధికారులు కూడా తక్షణమే స్పందించడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది.

## సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

**● జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు**

**● అన్ని కార్యాలయాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (అక్టోబర్, 6):**



సమాచార హక్కు చట్టం-2005 వారోత్సవాల సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అన్ని స్థాయిల ప్రభుత్వ కార్యాలయాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. ఈ నెల 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సోమవారం ఒక ప్రకటలో పేర్కొంటూ, ఈ వారోత్సవాల సందర్భంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలలోని అన్ని శాఖలు మరియు మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు సమాచార హక్కు చట్టంపై సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఈ చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఎలా ఉపయోగించుకోవాలి, ఏ పరిస్థితుల్లో సమాచారం కోరవచ్చు, చట్టం ద్వారా కలిగే ప్రయోజనాలు ఏమిటి వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకతను తీసుకురావడంలో కీలకమైన సాధనం. ప్రతి పౌరుడు దీనిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలి. అధికారులు ప్రజల్లో చట్టంపై అవగాహన పెంచేలా చురుకుగా పాల్గొనాలి,"అని పేర్కొన్నారు. అదే విధంగా, ప్రతి కార్యాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా ప్రదర్శన బోర్డులు, పోస్టర్లు, పుస్తకాలు ద్వారా సమాచార హక్కు చట్టంపై ప్రచారం చేయాలని కూడా ఆదేశించారు.

# సుల్తాన్‌పూర్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

"గ్రామ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే భరోసా" "డ్రైనేజ్, రహదారి సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించిన సబితా ఇంద్రారెడ్డి"





బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 13వ డివిజన్ సుల్తాన్‌పూర్ గ్రామాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా బొడ్రాయి దేవత వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, గ్రామ ప్రజలతో సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజ్ అవుట్‌లెట్ మరియు గ్రామ రహదారి పనులు ఆలస్యమవుతున్న అంశంపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వోలకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. సుల్తాన్‌పూర్ గ్రామ అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు చేపడతామన్నారు. మరికొన్ని రోజులలో ప్రధాన అభివృద్ధి పనులు పూర్తవుతాయనీ సబితా ఇంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి, కైసర్ బి ఓ ఎం, జె. శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మహమ్మద్ అఖిల్, బొర్రా మాధవరెడ్డితో పాటు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డీజీపీ శివధర్ రెడ్డిని కలిసిన గడ్డమీద జయకృష్ణ



మహేశ్వరం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06) ఇటీవల విడుదలైన గ్రూప్-1 పరీక్ష ఫలితాలలో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా నియమితులైన గడ్డమీది జయకృష్ణ సోమవారం డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ లను తుమ్మలూరు గ్రామ యువకుడు కటికల యాదగిరితో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామీణ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్య పూర్తి చేసి కష్టపడి గ్రూప్-1 స్థాయికి ఎదిగిన జయకృష్ణను డీజీపీ అభినందించారు. ఇంతటితో ఆగిపోకుండా క్రమశిక్షణతో యూపీఎస్సీ లక్ష్యాన్ని సాధించాలని తమ వంతు సహకారాన్ని అందిస్తామని మహేష్ భగవత్ ప్రోత్సహించారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠినచర్యలు

## స్థానిక ఎన్నికల నేపథ్యంలో కడ్తాల్‌లో సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసుల తనిఖీలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06): స్థానిక ఎన్నికలు సజావుగా జరుగడానికి ప్రజలంతా సహకరించాలని కడ్తాల్ సి.ఐ గంగాధర్ కోరారు. ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లలో భాగంగా సోమవారం కడ్తాల్ సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ, మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల సమయంలో శాంతి, క్రమశిక్షణ పాటించాలని, ఎవరైనా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎన్నికల కోడ్ సమయంలో నిబంధనలకు లోబడి నగదును తమతో కలిగివుండాలని, ఎవరైనా మద్యంను అనధికారికంగా లేదా అధిక ధరలకు విక్రయించినా, సేవించినా వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించేవారిపై, అమ్మే వారిపై కూడా పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అక్రమ కార్యకలాపాల గురించి ఎవరైనా సమాచారం అందించిన పక్షంలో వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సి.ఐ గంగాధర్ వివరించారు. అలాగే ఎన్నికల దృష్ట్యా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# జోరుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06) : రెండు దశబ్దాల తర్వాత స్నేహితులు అంతా కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నార్సింగి మున్సిపల్‌కి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1990-91 సంతవ్సరం చదువుకున్న విద్యార్థులంతా అప్పటి విద్య బోదించిన ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, సీతాబాయిలను పిలిచి ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నప్పటి జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏర్రోళ్ల వేణుకుమార్, వెంకటేశ్, విజయ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, సురేష్, సుమతి, భారతిభాయ్, అనిత, లక్ష్మీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం కల్పించాలని ఆశావహులు ఎమ్మెల్యేకు వినతి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06) స్థానిక ఎన్నికలలో తమకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావాహులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వారు ఎమ్మెల్యేను సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం ఎన్నో ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న తమకు స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించాలని కోరారు. ఆమనగల్లు జడ్పిటిసి స్థానాన్ని మాజీ జెడ్పిటిసి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చెంచు సంఘం రాష్ట్ర నాయకులు మంగ్లీ రాములు, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, రామ్ నుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, మాలేపల్లి మాజీ సర్పంచ్ రమణారెడ్డి, పోలేపల్లి మాజీ ఉపసర్పంచ్ దారెడ్డి అంజన్ రెడ్డి లు ఆశిస్తున్నారు. అదేవిధంగా మేడిగడ్డ జర్నల్ ఎంపీటీసీ స్థానాన్ని మాజీ ఎంపీపీ అనిత విజయ్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, నాయకులు విజయ్ రాథోడ్ ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయమే తుది నిర్ణయం అని, ఎవ్వరికి టికెట్టు కేటాయించిన పార్టీ విజయం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం కేశవులు, వసుపుల మానయ్య, కాలే మల్లయ్య, మాజీ ఎంపీటీసీ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతోష్‌కుమార్ జన్మదిన వేడుకలు..



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06) : మణికొండ మున్సిపల్ నాయకులు మంచికంటి సంతోష్‌కుమార్ జన్మదినం సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ని కలవడంతో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ మర్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పులకుమార్, నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, సినియర్ నాయకులు బషీర్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# దర్గా ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్




గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06) దర్గా ప్రీమియర్ లీగ్ (డిపిఎల్) సీజన్ ఎఎఎ 2025 మెగా వేలం - ట్రోఫీ ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా బి బి డి క్రికెట్ అరీనా లో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ అస్లాం బిన్ అబ్దుల్లా లు ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి చూపాలని సూచించారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత పని ఒత్తిడి కారణంగా మానసిక రుగ్మతులకు గురవుతున్నారన్నారు. మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి ఆరోగ్యంగా ఉండడానికి ప్రతిరోజు క్రీడా పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. దర్గా ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ సీజన్ 3 2025 క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు: అమెజాన్ వారియర్స్, సన్‌రైజర్స్ క్రికెట్ క్లబ్, ఐకె ఖాన్ ఏకే 47, ఫైట్ క్లబ్, వి జెడ్ కే, బ్లాక్ పాంథర్, రాక్‌చీఎహిమాయత్ సాగర్ పాల్గొనబోతున్నారని వెల్లడించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి స్పాన్సర్ గా నరేష్ యాదవ్ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. టోర్నమెంటు నిర్వాహకులు షేక్ జావిద్ ,శివ యాదవ్, కె శ్రీకాంత్ , తస్లీమ్ మిర్జా ,నందు యాదవ్, గబ్బర్ యాదవ్ లకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మలకి రత్నం, యువ నాయకుడు మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకుడు అంతరామ్ నరేష్ కుమార్, గఫర్ బేగ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న డి ఈ యాదయ్య



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్06)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోనేట విల్లాస్ ప్రాంతంలో భారీ భూగర్భ డ్రైనేజ్ పనులను సోమ వారం డిఈ జి. యా దయ్య అధికారులతో కలిసి పరిశీలిం చారు. అనంతరం కాంట్రాక్టర్ కు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

# దోమ జెడ్పీటీసీ రేసులో..
# మాజీ సర్పంచ్ దొరశెట్టి విజయలక్ష్మీ శాంతుకుమార్...

- రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం...
- గ్రామంలో దొరశెట్టి అంటేనే కాంగ్రెస్...
- జడ్పీటీసీ టికెట్ ఆశిస్తున్న విజయలక్ష్మీ శాంతుకుమార్...


సీఎం రేవంత్ రెడ్డితో శాంతుకుమార్.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాల్లో, మండలాల్లో రాజకీయ వాతావర ణం వేడెక్కింది. అధికార కాంగ్రెస్ పార్టీలో పోటీ ఎక్కువగా ఉంది. బీసీ రిజర్వు స్థానాల్లో చాలా మంది టికెట్ ఆశిస్తున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు, జెండా మోసిన కార్యకర్తలకు 2017 కంటే ముందు పార్టీలో ఉన్నవారికి గుర్తింపు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో దోమ మండల జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు బీసీ మహిళలకు రిజర్వు కావడంతో అదే మండలం ఖమ్మంనాచారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దొరశెట్టి విజయలక్ష్మీ శాంతుకుమార్ జడ్పీటీసీ రేసులో ఉన్నారు.

**రాజకీయ నేపథ్యం ఉన్న దొరశెట్టి కుటుంటం..**

దొరశెట్టి విజయలక్ష్మి శాంతుకుమార్ విద్యావంతురాలు, గతంలో సర్పంచ్‌గా చేసిన అనుభవం ఉంది. అంతేకాక కుండా ఆమె కుటుంబం రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. దోమ మండలంలోనే ఖమ్మం నాచారం గ్రామం అంటేనే ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి సిట్టింగ్ ప్లేస్ అనే పేరు ఉండేది. గత ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రాన్ని శాసించిన కమతం రాంరెడ్డికి విజయలక్ష్మి మామయ్య స్వర్గీయ చంద్రశేఖర్ కుడిభుజం అని చెప్పుకునే వారు.

135 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ చరిత్రలో 90 ఏళ్ల చరిత్ర దొరశెట్టి కుటుంబానికి ఉంది. తాతలకాలం నాటినుండి విజయలక్ష్మీ శాంతుకుమార్ కుటుంబం పార్టీలు మారకుండా కాంగ్రెస్ పార్టీకి పని చేశారు. జగన్మోహన్ రెడ్డి, కమతం రాంరెడ్డి మం త్రిగా ఉన్న సమయంలో దొరశెట్టి చంద్రశేఖర్ రెండు పర్యాయాలు పీఏసీ ఎస్ చైర్మెన్‌గా పని చేశారు. మండలంలోని చాలా గ్రామాలకు ఆయన పట్వా రిగా విధులు నిర్వహించారు. దీంతో మండలంలోని మారుమూల గ్రామంలో కూడా దొరశెట్టి చంద్రశేఖర్ అంటే గుర్తు పట్టనివారు ఉండరు. ఆయన చేసిన సేవలు ఆయన కుటుంబానికి ఉన్నాయి. ఏ గ్రామానికి వెళ్లిన ఫలానా కుటుంబం అని చెబితే చాలు ప్రేమతో పలుకరిస్తారనేది వినికిడి.

ప్రజల్లో దొరశెట్టి కుటుంబానికి మంచిపేరు, ఆదరణ ఉంది. ఆ తర్వాత కూడా 2014 ఎన్నికల్లో, 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్రెడ్డి గెలుపుకోసం కూడా ఆ కుటుంబ సభ్యులంతా కలిసి పనిచేశారు.

**పార్టీబలోపేతం కోసం అహర్నిశలు కృషి....**





విజయలక్ష్మీ భర్త దొరశెట్టి శాంతు కుమార్ కాంగ్రెస్ పార్టీకోసం అహర్నిశ లు పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన దోమ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా పార్టీకి సేవలందిస్తున్నారు. ఈ కుటుంబం నుండి సొంత గ్రామంలోనే కాకుండా పక్క గ్రామాల్లో ఎక్కడ పోటీ చేసినా ఇప్పటి వరకు ఓటమి లేదు. పనిచేస్తే కార్య కర్తలను పార్టీ గుర్తిస్తుందనే ఆశాభా వం ఆ కుటుంబం వ్యక్తం చేస్తుంది. ఇదే ఆశతో దొరశెట్టి కుటుంబానికి చెందిన దొరశెట్టి విజయలక్ష్మి శాంతుకుమార్ జడ్పీ టీసీ టికెట్ ఆశిస్తున్నా రు. గతంలో విజయల క్ష్మీ మైలారం గ్రామ పంచా యతీకి సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రమంతట టీఆర్ఎస్ గాలి వీస్తున్నా విజయలక్ష్మీ శాంతు కుమార్ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందారు. రిజర్వేషన్ ఏదీ ఉన్న ఆ గ్రా మం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని చెప్పవచ్చు. అందుకు కారణం దొరశెటి కుటుంబం అని చెప్పవచ్చు. గ్రామస్తులకు ఎళ్లవేళల అందుబా టులో ఉండి సేవలు చేయడమే కారణం. మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన వీరి కుటుంబా నికి మంచిపేరు. ప్రజాదరణ ఉంది. జడ్పీటిసి టికెట్ ఇస్తే తప్పకుండా గెలుస్తా మని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ నేపథ్యం, చరిత్ర కలిగిన కాంగ్రె స్ పార్టీలో తాము చేసిన సేవలను గుర్తించి టికెట్ ఇవ్వాలని వారు ఎమ్మెల్యే రాంమ్మోహన్రెడ్డిని కోరుతున్నారు.

**జడ్పీటీసీగా అవకాశం కల్పించండి....**

**దొరశెట్టి విజయలక్ష్మి శాంతుకుమార్....**



దోమ మండల జడ్పిటిసిగా అవకాశం కల్పించాలి. గతంలో సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి కృషి చేశాను. ఇప్పుడు జెడ్పి టిసిగా అవకాశం కల్పిస్తే దోమ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాను. పార్టీకి విధేయతగా పనిచేస్తున్న నన్ను గుర్తించి అవకాశం ఇస్తుందని భావిస్తున్నా...

# ఆలయ నిర్మాణానికి విరాళం

**పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్**




**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):** కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న శివాలయ నిర్మాణానికి పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ తమిళనాడు మేస్త్రి రాజుకు రూ.1లక్ష 50వేల రూపాయలను విరాళంగా అందించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యా త్మిక కార్యక్రమా లలో పాల్గొన్నాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించి ఆలయ నిర్మాణానికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు బిజారం రామచంద్రయ్య, బిజారం రాములు, బీరయ్య, భీమయ్య, ల్యగల చంద్రయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి..

- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)** స్థానిక సంస్థల ఎన్నికలలో తెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నా రు. సోమవారం కుల్కచర్ల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి అనందం, నాయకులు మోత్కూర్ వెంకటేష్, కొమ్ము శ్రీనివాస్, కృష్ణయ్య, స్థానిక కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు దళితులపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి...

- బిజెపి, బిఆర్ఎస్ ఏకమై దళితులపై దాడి చేయడం, బిజెపి నాయకులు వారిని ప్రోత్సహించడం భావ్యం కాదు
- తాండూరు మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సంగం కలాన్ మాజీ సర్పంచ్ ఎస్. మేఘనాథ్ గౌడ్

**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):** తాండూరు మండలం సంఘం గ్రామంలో గత నాలుగైదు రోజుల క్రితం దళితులపై దాడి చేసి గాయపరిచిన వారికి మద్దతు ఇస్తూ బిజెపి నాయకులు చేసిన విమర్శలకు సోమవారం తాండూ రు మండలం మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సంగం కలాన్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ హైదరాబాదులోని ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న బాధ్యతని పరామర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..... బిజెపి, టిఆర్ఎస్ నాయకులు దళితులపై చిన్న చూపు చూడడమే కాకుండా గ్రామంలో ఎదుగుతున్న వారి వారి పనులు వారు చేసుకుంటూ జీవిస్తుంటే వారిపై రాడ్లతో దాడి చేసి, గాయాల పాలు చేసిన వారికి మద్దతు పలుకుతూ రాజకీయం చేయ డం విడ్డూరమని తాండూరు మండలంలోని బిజెపి నాయకులు దళితులపై ఇంత చిన్నచూపు చూస్తారని విమర్శించారు.గ్రామంలో చిన్నచిన్న తగాదాలను మండల స్థాయికి తీసుకువచ్చి మండల నాయకులు ఈ తగాదాలను పెద్దగా చేస్తున్నారని విమర్శలు చేశారు. మా గ్రామము కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి జీవిస్తున్నామని మా గ్రామానికి బిజెపి నాయకులు రాజకీయం చేస్తు న్నారని విమర్శించారు. దాడిలో కాంగ్రెస్ నాయకులు కక్ష్యపూరితంగా బీజేపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించేలా చేశారని బీజేపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. గ్రామంలో అందరు కులమతాలకు అతీతంగా జీవిస్తున్నా రని అన్నారు. కొందరు కావాలనే దళిత వర్గాలకు చెందిన వారిపై దాడులకు పాల్పడి అల్లర్లు.. అశాంతికి పాల్పడుతున్నారని అన్నారు. దళిత వర్గాలకు చెందిన వారిపై మూకుమ్మడిగా దాడులు చేయడమే కాకుండా.. దీనిని అడ్డం పెట్టుకుని కావాలనే దాడులు చేయిస్తు న్నారని అంటూ బీజేపీ నేతలు బైరాగి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గొడవలను ప్రోత్సహించే నైజం తమది కాదని, గతంలో ఎన్నో వివాదాల్లో.. దాడుల్లో.. చిన్న.. చిన్న కేసులతో సరిపోయే సంఘటనలను పెద్ద కేసులుగా మార్చిన పేరు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఉందని అన్నారు. దాడిలో గాయపడి.. చావు దెబ్బతింటుంటే చూస్తూ ఊరుకుని ఉండిపోవాలా అని ప్రశ్నించారు. ఘర్షణలో ప్రాణాలు పోయి ఉంటే బాధ్యత ఎవరిపై ఉండేదని ప్రశ్నించారు. దాడిలో గాయపడిన బాధితులకు మద్దతు ఇస్తే.. కుట్రలు, కుతంత్రాల అంటూ అపవాదులను అంటగట్టడం సమంజసం కాదని అన్నారు. దళితులపై దాడులకు పాల్పడి.. వేదాలు వల్లించనట్లు రాజకీయాలు మానుకోవాలని అన్నారు. బాధితులను దాడి



చేసిన ఘటనలో నిందితులకు చట్టపరంగానే చర్యలు తీసుకున్నారని, ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కారణం అంటూ రాజకీయాలను జోడించడం మంచిదికాదన్నారు.

# స్థానిక సమరంలో గెలుపే లక్ష్యంగా పనిచేయండి...

**- ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించండి... - కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చిన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో ఉండే అభ్యర్థుల ఎంపికను ఖరారు చేయడానికి పార్టీలో ఉండే ఆశావాహుల పేర్లు పార్టీ ముఖ్య నాయకులు నమోదు చేసుకున్నారు. సోమవారం మండల కేంద్రం లోని డి ఎస్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహా ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కార్యకర్తలు స్థానిక పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సాంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలు సమర్థవంతంగా అమలు అవుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. స్థానిక పోరులో పార్టీని నమ్ముకొని బరిలో ఉంటున్న అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. మండల కేంద్రం లోని అన్ని గ్రామాలు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, ప్రతి గ్రామంలోని కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని,పార్టీకి బలం కార్యకర్తలేనని తెలిపారు. అనంతరం ఆశావాహుల పేర్లు నమోదు చేసుకున్నారు. పార్టీ నిర్ణయానికి అందరు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం బ్యాంక్ మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దెంది రామ్ రెడ్డి, యాచారం మండలం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గులాం అక్బర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు అమృత సాగర్ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లిక్కి పాండురంగా రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిన్నోళ్ల మల్లేష్ , యువజన కాంగ్రెస్ యాచారం మండల అధ్యక్షుడు పాశం జయప్రకాష్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**-చౌదరి గూడెంలోని ఆర్య సమాజంలో బిజేపి పార్టీ మండల కార్యశాల - ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, మచ్చ సుధాకర్ రావు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:6): ఈ రోజు ఆర్యసమాజం లో బి జే పి పార్టీ మండల కార్య శాల సమావేశంమండల బి జే పి అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో జరిగింది.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ము లో స్థానిక సంస్థల ఎన్నికలు ఆసన్నమైందని ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిగా అభ్యర్తులు గెలిచెట్టు కష్టపడాలి అని ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ మండలంలో అన్ని ఎం పి టి సి స్థా నాల లో బి జే పి పార్టీ తరపున అభ్యర్థులను ఖరారు చేయాలని, ఆలాగే జడ్పీటిసి స్థానా నికి కూడా పోటీలో బి జే పి పార్టీ తరపున పోటీచేస్తారు అని ఆయన అన్నారు. అన్ని స్థానాలలో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త శ్రమించి అన్ని స్థానాల్లో విజయం సాధించా లని ఆయన సూచించారు. గెలుపు కోసం ప్రతి కార్యకర్త శ్రమించి సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలి అని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ఎవ్వరూ విడుచుకోవద్దని సంఘటన మే శక్తి హై అని ఈ సమావేశం కు విచ్చేసిన వారంద రు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాల చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్, యువ నాయకులు కూరుమయ్య, ప్రశాంత్, గొల్ల రాజు, కొండ శ్రవణ్, ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి : ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06 ) క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు, సంఘ సేవకులు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్ప దేవాలయ సమీపంలో వస్పుల శివ కుమార్ స్మారకార్థంగత 5 రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ సోమవారంతో ముగిసింది.. ఈ కార్యక్రమానికి పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై విన్నర్ కు షీల్డ్ తో పాటు రూ. 20 వేల నగదు బహుమతి , రన్నర్ కు షీల్డ్ తో పాటు నగదు బహుమతి అందచేశారు.విన్నర్ గా శివం టీం జూనియర్స్ రన్నర్ గా ఎంకే ఛాలెంజర్స్ గెలుపొందినట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా తో పాటు ప్రభుత్వ పాఠశాలలో క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తూ ప్రతి ఏడాది కోట్లాది రూపాయిలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయి ఆయన చెప్పార. ఈ కార్యక్రమంలో శివకుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్స్ ప్రభుశంకర్, వస్పుల శివకుమార్, శ్రీకాంత్, రాజు, చెన్నకేశవులు, మహేందర్, మహేష్, అప్సర్, రమేష్, వరల్డ్, వస్పుల సురేష్, శివ,అమనగల్ క్రికెట్ అసోసియేషన్ ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జల్‌పల్లిలో ఓట్ చోరీ సంతకాల పోరుబాటు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):దేశవ్యాప్తంగా ఓట్ చోరీ సంతకాల పోరుబాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమర శంఖం పూరించిందని జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ. ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఓట్ చోరీ సంతకాల పోరుబాటు కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, జల్ పల్లి గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద ఓట్ చోరీ సంతకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ లో ఉద్యమాలు చేస్తుందని, అదే తరహాలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మన నాయకులను మనం ఎన్నుకునేందుకు, భారత రాజ్యాంగం మనకు ఓటు హక్కు ద్వారా స్వేచ్ఛ కల్పించిందని, జల్ పల్లిలో చేపడుతున్న ఓట్ చోరీ సంతకాల పోరుబాటుకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్, జల్ పల్లి ఐఎన్ టియుసి అధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, నవాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడ,గుర్రంగూడ రోడ్లపై మురుగు నీటి సమస్య తీవ్రత

**-"అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ పగిలి ప్రజలకు ఇబ్బందులు"**

**-"సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్‌కు నివేదించిన కాంగ్రెస్ నాయకులు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అల్మాస్‌గూడ నుండి గుర్రంగూడకు వెళ్లే ప్రధాన రోడ్డుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ పగిలిపోవడంతో మురుగు నీరు రోడ్డుమీద పారుతూ తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, అలాగే 24వ, 26వ డివిజన్లకు చెందిన విశాఖనగర్ ఫేజ్%–%3, శ్రీ సాయి హోమ్స్, శ్రీ వెంకటేశ్వర కాలనీ నివాసితులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ పరిస్థితిని స్థానికులు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ, కొంతమంది కాలనీవాసులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలన నిర్వహించారు. డ్రైనేజ్ పైప్ పగిలి రోడ్డంతా మురుగు నీరు వ్యాపించి, దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యపై మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడిన నాయకులు, సమస్య తీవ్రతను వివరించగా కమిషనర్ డి.ఈ. వెంకన్న తక్షణ చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లా రెడ్డి, గోలి రంజిత్ రెడ్డితో పాటు కాలనీవాసులు రూపచారి, సందీప్ రెడ్డి, చెవుల శ్రీను, రాజశేఖర్, గాంధీ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో రాజకీయ సందడి...

**● ఆశించిన వారికి అవకాశం లేకపోవడంతో అసంతృప్తి ● అభ్యర్థుల గెలవు కోసం సీనియర్ నాయకుల పట్టు ● అభ్యర్థుల ఎంపికల్లో నాయకులు బీజి బీజి ● బలమైన అభ్యర్థుల ఎంపికకు కసరత్తు**

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 05)**: స్థానికి ఎన్నికల సందడి గ్రామాలకు సోకింది. జిల్లా పరిషత్, మండల పరిషత్, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్‌లు కరారు కావడంతో గ్రామాలల్లో రాజకీయ వాతావరణం ఒక్క సారిగ మారిపోయింది. రాజకీయ పక్షాలన్ని రంగంలోకి దిగాయి. ఆశించిన వారికి అవకాశం లేకపోవడంతో పలు గ్రామాలల్లో అసంతృప్తి కనబడుతుంది. రిజర్వేషన్‌లను భట్టి అభ్యర్థుల ఎంపికకు కసరత్తులు ప్రారంభించారు. విజయ దశమి పండుగను పురస్కరించుకోని పట్టణ ప్రజలు గ్రామాలకు రావడం, ఇదే సమయంలో స్థానిక ఎన్నికల కోడ్ రావడంతో రాజకీయం గ్రామాలల్లో ఊపందుకుంటుంది. మండల నాయకులు గ్రామాలల్లోని ముఖ్య నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి, అభ్యర్థుల వేటల్లో ఉన్నట్లు పడ్డారు. ప్రతి కార్యకర్త అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు అంటున్నారు. ఎవరిని కదిపిన రాజకీయ ఎత్తులుపై ఎత్తులను చర్చించుకోవడం కనిపిస్తుంది. రిజర్వేషన్‌లను బట్టి పోటి చేసేందుకు పలువురు సిద్దం అవుతున్నారు. రిజర్వేషన్ అనుకూలంగా ఉందని, ఈ అవకాశం మళ్లి రాదంటు గ్రామాలల్లో నాయకులు పెద్ద ఎత్తున పోటికి సిద్దం అవుతున్నారు.పలు గ్రామాలల్లో మూడు నెలల ముందు నుండే విందులు, రాజకీయ బేటీలు మెదలయ్యాయి. మరి కొంత మంది కార్యకర్తలను, నాయకులను, బందువులను కలువడం, పోటి చేస్తే ఏ విదంగా ఉంటుదో అంటు వివరాలు సేకరిస్తున్నట్లు గ్రామాలల్లో కర్యకర్తల ద్వార తెలసుకుంటున్నారు.

సర్వే ఆదారంగానే జడ్పీటీస అభ్యర్థుల ఎంపిక ఉంటుందని మండల ముఖ్య నాయకులు అంటున్నారు. పెద్దేముల్ జడ్పీటీసీ పీఠాన్ని ఏలాగైన కైవసం చేసుకోవాలని ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంతురెడ్డి సైతం జిల్లా వాసిక ఉండటంతో ఈ ఎన్నికలను హస్తం పార్టీ ప్రతిష్టాత్మంగా తీసుకుంటున్నట్లు తెలస్తుంది. కాగ బీఆర్ఎస్ మాత్రం ఈ సారి పెద్దేముల్ మండలంలో జడ్పీటీసీ జెండా ఎగురవేయడం ఖాయ మని ధీమ వ్యక్తం చేస్తుంది. మండలం నుండి ఇరు పార్టీ నాయకులు ముగ్గురు అభ్యర్థుల పేర్లను కరారు చేస్తు అధిష్టానంకు పంపనున్నలు సమాచారం.

| | | |
|---|---|---|
| మొత్తం ఓటర్లు | - | 40, 828 ఓటర్లు |
| పురుషులు | - | 19, 804 |
| స్త్రీలు | - | 21,024 |
| గ్రామ పంచాయతీలు | - | 37 |
| పంచాయతి వార్డులు | - | 308 |

కాగ పెద్దేముల్ మండల జడ్పీటీసీ బరిలో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి శంకర్ మాజీ ఎంపీటీసీ (తట్టెపల్లి), సుమిత్ర రాథోడ్ (ఓంలానాయక్‌తండా), రాము నాయక్ (పెద్దేముల్ తండా), నానవత్ సురేష్ (దారుణివాగుతండా), శివరాం నాయక్ మాజీ సర్పంచ్ (పాషాపూర్). బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ భర్త రవినాయక్ (మన్‌సాన్‌పల్లి), మాజీ సర్పంచ్ కుమారుడు జయరాం నాయక్ (జైరాంతండా – తట్టెపల్లి), మేహన్‌సింగ్ (పెద్దేముల్ తండా), ధన్‌సింగ్ మాజీ ఎంపీటీసీ (అడ్కిచెర్ల), విజయ్ (ఓంలానాయక్‌తండ) అభ్యర్థుల పేర్లు జడ్పీటీసీ




బరిలో ఉంటున్నట్లు తెలస్తుంది. అంతేగాకుండా మరి కోందరు బరిలో ఉంటున్నట్లు సమాచారం.కాగ బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు ఇరు పార్టీ మండల ముఖ్య నాయకులు ప్రయత్నిస్తున్నట్లు తెలస్తుంది. ప్రస్తుత గ్రామాలల్లో రాజకీయం హట్ హట్‌గా మరిపోతుంది. పోటీల్లో ఎవరు ఉంటారు ... ప్రజలు ఎవరి పక్షాన ఉంటారు ... అనే చర్చలు జోరందుకున్నాయి. అన్ని పార్టీల నుండి పోటి చేసేందుకు ఆశావాహులు సిద్దం అవుతున్నారు. గ్రామాలల్లో పట్టును నిలుపుకునేందుకు రాజకీయ పార్టీల నేతలు తీవ్ర మంతనాలు కోనసాగిస్తున్నారు. ఎలాగైన స్థానిక ఎన్నికల్లో పై చెయ్యి సాధించాలని పట్టుదలతో నాయకులు ముందుకు సాగుతున్నట్లు తెలస్తుంది. మరి కొంత మంది నాయకులకు ఎంపీటీసి లేదా సర్పంచ్ పోటీలల్లో నిలబడ వచ్చని ముఖ్య నాయకులు వారిని సముదాయిస్తున్నట్లు తెలస్తుంది. ఏది ఏ మైన పెద్దేముల్ మండలంలో రాజకీయం వేడెక్కుతుంది.

కాగ మంది కొంత మంది నాయకులు డబ్బులు ఉన్న వారికే జడ్పీటీసీ టికెట్టు సహకరిస్తున్నట్లు సమాచారం.ఏది ఏ మైన పెద్దేముల్ మండలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి.

# మర్పల్లి హైస్కూల్‌ను తనిఖి చేసిన డిఇఓ రేణుకాదేవి

**● కంప్యూటర్ లాబ్ ప్రారంభిన డిఇఓ..**

**మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్06)** మర్పల్లి మండల కేంద్రంలోని ప్రభూత్వ ఉన్నతపాఠ శాలను జిల్లావిద్యాధికారి రేణుకాదేవి సోమవారము తనిఖి చేశారు. పాఠశాలకు సంబం దించిన వివిధఫైల్‌ను ఆమే తనిఖి చేశారు. విద్యార్థులకు కంప్యూట ర్‌పై అవగహాన కల్పించా లనీ నేటి ఆధునిక సమాజంలో విద్యాతో పాటు కవప్యూటర్ విద్యెంతో అవసరమనీ ఆమే తెలిపారు. ఉపాద్యా యులతో డిఇఓ వివిధ విషయాలపై చర్శించారు. అనంతరం కంపూటర్ ల్యాబ్‌ల్యాబ్‌ను ప్రారంబించారు. మద్యాహ్న భోజనం రిజిష్టర్‌ను పరిశీలించి భోజనం విషయమై నాణ్యమైనా భోజనం అంధించాలనీ ఉపాధ్యాయులను ఆమే ఆదేవించారు. ఈ కార్యక్రమంలో ఆమే వెంట ఎంఇఓ కే అంజిలయ్య, ఉపాద్యాయులు పాల్గోన్నారు.


కంప్యూటర్‌ల్యాబ్‌ను ప్రారంబింస్తున్న డిఇఓ, ఉపాద్యాయులతో చర్చిస్తున్న డిఇఓ



# ఎంపీడీఓ కార్యాలయంను పట్టించుకోండి సార్..

**● కంపు కొడుతున్న కార్యాలయం... ఎక్కడి చెత్త అక్కడే ● పట్టించుకోని అధికారులు ● సమయపాలన పాటించని సిబ్బంది**


పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( ఆక్టోబర్ 06)**: పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయం ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా మారుతుంది. ఏ అధికారి ఎపుడు వస్తారు ... ఎప్పుడు పోతారో తెలియడం లేదు. సమయపాలన అసలుకే పట్టదు.పర్మినెంట్ ఎంపీడీఓ లేక పోవడం, ఉన్న పర్మినెంట్ ఎంపీఓకు ఇన్‌చార్జీ ఎంపీడీఓ బాధ్యతలు అప్పగించడంతో వారు ఎటు వెళ్లాలి ... ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ఉన్న సిబ్బంది కూడ అసలుకే సమయ పాలన గుర్తుకు రాదు. దీంతో మండలంలో పాలన అస్త వ్యస్తంగా మారుతుంది. తీర కార్యాలయం చుస్తే శుభ్రంలేక కంపుకోడుతుంది. ఎక్కడి చెత్త అక్కడే దర్శనం మిస్తుంది. భవనం పైన వర్షం నీరు చేరి, గదులు ఉరియడంతో గదుల్లో దుర్వాసన వెదజల్లుతుంది. ఇదే మని అడగితే సరైన సమాదానం ఇచ్చె నాథులు లేరు. ఉన్న సిబ్బంది ఆయరాం ... గయ రాం అన్నట్లుగ తెలస్తుంది. ప్రతి నిత్యం అధికారులు, సిబ్బంది రావడం తప్ప కార్యాలయం గురించి అసలుకే పట్టించుకోవడం లేదు. కార్యాలయం ముందు, వెనుక, భవనం పైన బాగంలో చెత్త దర్శన మిస్తుంది. కార్యాలయంకు వచ్చె ప్రజలు చుట్టు పక్కన దుర్వసనకు ఇబ్బందులు పడుతున్నారు. అసలుకే స్థానిక ఎన్నికల సమయం . మండల పరిషత్, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికల సమయంలో మండల పరిషత్ కార్యాలయం నుండే కోనసాగవలసి ఉందని తెలస్తుంది. ఉన్నతాధికారులు ఎవరు వచ్చిన ఇదే కార్యాలయంకు రావలసి ఉంది. ఇప్పుడే పెద్దేముల్ ఎంపీడీఓ కార్యాలయం పరిస్థితి ఇలా ఉంటే ఎన్నికల సమయంలో కార్యాలయం పరస్థితి ఏలా ఉంటుందో అర్థం కావడం లేదని పలు గ్రామాల నాయకులు, ప్రజలు అంటున్నారు. గతంలో ఎంపీడీఓ కార్యాలయం కు వచ్చె నాయకులు, అధికారులు కార్యాలయంలో సిబ్బంది, పనులను చూసి ఎంతో సం తోషపడేది. ప్రస్తుతం మండల పరిషత్ కార్యాలయంకు రావాలంటే చీ కోడుతు న్నారు. దిన దిన కార్యాలయం, గదులు అధ్వానంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న ఎంపీఓ రతన్‌సింగ్‌కు అదనపు ఎంపీడీఓ భాధ్యతలను ప్రభుత్వం ఇవ్వడంతో వారు ఏమి చేయాల్లో అర్థం కాకా తలపట్టుకుంటున్నారు. గ్రామాలల్లో ప్రజలు మురుగు కాల్వలు శుభ్రం లేక, తాగు నీరు సక్రమంగా అందక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి ఎంపీడీఓ కార్యాలయంను పట్టించుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


వర్షం నీరు కార్యాలయంలోకి వస్తున్న దృశ్యం


భవనం పైగ కుప్పలుగా మారిన చెత్త


భవనంపై నిలచిన వర్షం నీరు


ఉరుస్తున్న కంప్యూటర్ గది


కార్యాలయం ముందు పెంట కుప్పల మారిన చెత్త

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు

# అందరూ సహకరించాలి...

- రెండు దశల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు
- జిల్లాలో పక్కాగా ఎన్నికల కోడ్ అమలు చేస్తాం
- విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):**

వికారాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ ఐ సి హాలు నందు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి మరియు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని పేర్కొన్నారు. గ్రామపంచాయితి ఎన్నికలను మూడు విడతలుగా జిల్లాలోని 20 మండలాల్లోని 594 గ్రామపంచాయితీలకు 5058 వార్డులలోని పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అదే విధంగా 20 జడ్పిటిసి, 227 యంపిటిసి స్థానాల ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయితి ఎన్నికలను రెండవ విడతలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్ పేట్, దుద్యాల, వికారాబాద్, ధరూర్, మోమిన్ పేట, నవాబ్ పేట్, బంట్వారం, మర్పల్లి, కోట్ పల్లి 11 మండలాల్లోని 288 గ్రామపంచాయితిలలో 2490 వార్డులలో, మూడవ విడతలో పరిగి, పూడూర్, కుల్క చెర్ల, చౌడాపూర్, దోమ, తాండూర్, భాసీరా బాద్, యాలాల్, పెద్దేముల్, 9 మండలాల్లోని 306 గ్రామపంచాయితిలలోని 2568 వార్డులలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జడ్పిటిసి, యంపిటిసి ఎన్నికలను రెండు విడతలలో 594 గ్రామపంచాయితీలలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, జిల్లాలో మొత్తం ఓటర్లు 6,98 ,472 మంది, పురుషులు 3,43,668, మహిళలు 3,54,788, ఇతరులు 16,మొత్తం పోలింగ్ స్టేషన్ లు 1289,పోలింగ్ లొకేషన్లు 614, మొదటి విడత లో 11 మండలాలు 115 ,రెండవ విడత లో 09మండలాలు 112, మొత్తం 227 ఏంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు 4, రిసిప్షన్ సెంటర్లు 4, స్ట్రాంగ్ రూమ్స్ 3, కౌంటింగ్ సెంటర్స్ 3 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఇందుకొరకు 12 జిల్లా నోడల్ అధికారులు, 105 మంది జోనల్ స్థాయి అధికారులు, 45 ఫ్లయింగ్ స్క్వార్డ్ టీం లు, 59 సిట్టింగ్ స్క్వాడ్స్ టీంలు, 20 యంసిసి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు.

ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు.

నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీసీ బస్టాండా... పశువుల కొట్టమా...

- అధికారులు పట్టించుకోక శితిలావస్థకు చేరుతున్న పెద్దేముల్ ప్రయాణికుల ప్రాంగణము
- పిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)ః**

ప్రభుత్వం లక్షల రుపాయలు ఖర్చుపెట్టి పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్మించిన బస్టాండ్ పశువుల పాకగ మారుతుంది. వివిధ గ్రామాలకు వెళ్లె ప్రయాణికుల కోసం అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం సుమారు రూ.4లక్షలకు పైగ నిధులు ఖర్చు పెట్టి మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు చేసింది.గతంలో ఊరి భయట ఉండటంతో అప్పట్లో బస్సులు ఆపడం లేదు. ప్రస్తుతం గ్రామం మధ్యన ఉన్న ఒక్క బస్సు రావడం లేదని, ఈ విషయాన్ని సంబందిత అధికారులకు పలు మార్లు పిర్యాదులు చేసిన లాభం లేదని పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, మారేపల్లి, రుద్రారం, గోపాల్‌పూర్, తట్టెపల్లి, పాషాపూర్‌తో పాలు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. అంతేగాకుండా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సుమారు నాలుగు లక్షలకు పైగ నిధులు ఖర్చు పెట్టి రెండు సార్లు బస్టాండ్‌ను మరమ్మత్తులు కూడ చేశారు. అప్పట్లో కోన్ని రోజులు తాండూరు నుండి జహిరాబాద్, వికారా బాద్, రోంపల్లి, సంగారెడ్డి, నాగులపల్లితో పాటు పలు గ్రామాలకు వెళ్లె బస్సులు బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లెది. ఇక్కడ ఆర్‌టీసీ సిబ్బందిని కూడ ఏర్పాటు చేశారు. రెండు నెలల తరువాత ఒకటి ఒకటి బస్సులు రాక పోవడంతో అధి శిథిలావస్థకు చేరుతుంది. రాత్రి సమయంలో లైట్లు లేకపోవడంతో తాగుబోతులకు, జల్సాలకు అడ్డాలుగా మారుతుందని పలు గ్రామాల ప్రయాణికులు అంటున్నారు. ఈ విషయాన్ని తాండూరు ఆర్‌టీసీ అధికారులకు విన్న వించిన వారికి పట్టడం లేదని ప్రయాణికులు మండి పడుతున్నారు. దీంతో వచ్చె బస్సులు కూడ పలు సమయాలల్లో బస్టాండ్‌లల్లో బస్సులు నిలుపాలని డ్రైవర్‌లను కోరిన వారు ఆపడం లేదని పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లె ఉద్యోగుల ద్వార తెలస్తుంది.



పెద్దేముల్ బస్టాండ్‌లో పశువులు కట్టెసిన దృశ్యం

బస్టాండ్‌కు సమాపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎమ్మార్వో, ఎంపీడీఓ, రైతు వేధిక తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు సమీపంలో ఉన్నాయి. ప్రస్తుతం పాత బస్టాండ్‌లల్లో జీపులు, లారీలు, ఆటోలు ఎక్కడ పడితే అక్కడ నిలుపడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలకు వెళ్లె విద్యార్థులు ఉదయం, సాయంత్రం సమయంలో నానా ఇబ్బందులు పడుతున్నందున వెంటనే ఆర్‌టీసీ అధికారులు స్పందించి ప్రస్తుతం పశువుల కొట్టంగా మారిన దానిని వెంటనే ఖాళీ చేయించి, వచ్చి పోయే బస్సులను నిలిపి ప్రయాణికులకు వసతులు కల్పించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. త్వరలోల ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు బస్సులు కూడ వచ్చెల చుడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు : కుల్కచర్ల బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):**

చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి కుల్కచర్ల మండల బిజెపి నాయకులు చేవెళ్ల పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, బీజేపీ జిల్లా కార్య వర్గ సభ్యులు గాదె మహిపాల్, మండల ఎంపీటీసీ కో కన్వీనర్ గాదె మల్లేష్, బీజేపీ నాయకులు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# నేడు బిజెపి మీడియా సమావేశం



మహేశ్వరం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 0)తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ టెంపుల్ సమీపంలోని వేణుగోపాల గుడి వద్ద మంగళవారం ఉదయం 10:30 గంటలకు మీడియా సమావేశం ఉంటుందని మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందేల శ్రీరాములు యాదవ్, నియోజక వర్గ కన్వీనర్ ఏల్మటి దేవేందర్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్, ముఖ్య నాయకులు పాల్గొని మున్సిపాలిటీలోని మన సమస్య లపై మీడియా సమావేశంలో వెల్లడిస్తారని ఆమె పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**బిఆర్ఎస్‌లో చేరుతున్నవారికి కాండువాలు కప్పి స్వాగతిస్తున్న మాజీ ఎమ్మెల్యే**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06): కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం మాజీ ఎంపిటిసి బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మండల మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారిలో రవి, రామోజీ, శివయ్య, శ్రీశైలం, రామకృష్ణ, మల్లయ్య, పాండు, రవిలకు బిఆర్ఎస్ కాండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, రావిచేడ్ బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు బాలకృష్ణ, లింగం, జితేందర్ రెడ్డి, బిక్షపతి, మల్లేష్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు సృష్టించడం

# దేశానికి గర్వకారణం




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్06): సోను కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఘన విజయాన్ని సొంతం చేసుకోవడం దేశానికే గర్వకారణమని సోను కరాటే నిర్వాహకురాలు అన్నారు. ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు తమ ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ప్రపంచ రికార్డు సృష్టించడం దేశానికి గర్వ కారణం ఈ గిన్నిస్ ప్రోగ్రామ్ వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ బాల మురుగన్ సమన్వయంతో చెన్నైలోని ఎస్.ఐ.వి.ఇ.టి. కాలేజీలో జరుపుకున్నారు. ఈ వేడుకకు గిన్నిస్ అధికార ప్రతినిధి రిషి నాథ్ ముఖ్య అతిథిగా హాజరై సోను కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు డైరెక్టర్ మాస్టర్ ఎస్. సోను గిన్నిస్ మెడల్, సర్టిఫికేట్ అంద చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఎ.కె.ఎస్. వినోద్ సర్వాగి, ఎన్.ఎస్. సరవణన్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. మాస్టర్ ఎస్. సోను శిక్షణలో గిన్నిస్ రికార్డ్ సాధించిన విద్యార్థులు కమాటాం శ్రీయాంష్,కోలిచిలిమి యశ్వంత్, కేశనమోని నిత్విక్ గౌడ్,మొహమ్మద్ యాస్మీన్, మొహమ్మ లను పలువురు అభినందించినట్లు ఆమె వివరించారు.

# చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి వేధింపుల నుంచి కాపాడాలని కన్నీటి పర్యంతం

- ఫిర్యాదు చేస్తే మాపైనే కేసు న్యాయం చేయాలని బాధితుడి ఆవేదన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( అక్టోబర్,6):** చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి చేత వేధింపులు, బెదిరింపులు ఎదుర్కొంటున్నామని, న్యాయం చేయాలని అచ్యుత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యదర్శి డాక్టర్ కపిల్ కుమార్ శర్మ విజ్ఞప్తి చేశారు. సోమవారం బొమ్మరాసిపేట శివారులోని తమ ఇనిస్టిట్యూట్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన తన గోడును వెల్లబోసుకున్నారు. "మా మీద జరుగుతున్న అన్యాయాన్ని ఆపాలని, న్యాయం చేయాలని కోరుతున్నా" అని కన్నీటి పర్యంతమై అన్నారు.డాక్టర్ కపిల్ కుమార్ శర్మ మాట్లాడుతూ,.. "లియోనియో రిసార్ట్‌లో మాకు చెందిన 66,531 చదరపు అడుగుల స్థలాన్ని మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి బినామీ ఎన్.వి. రామా రాజు వాడుకుంటున్నారు. లీజు గడువు ముగిసినా స్థలాన్ని తిరిగి ఇవ్వకపోగా, అద్దె కూడా చెల్లించడం లేదు. అంతేకాదు, మమ్మల్ని భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు" అని వాపోయారు.

"నా సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు తయారు చేశారు. ఈ విషయమై షామీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా. కానీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. దానికి బదులుగా మాపైనే దౌర్జన్యం కేసు నమోదు చేశారు. నకిలీ పత్రాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించినా స్పందన లేకపోవడం బాధాకరం" అని అన్నారు.

తమకు రావలసిన అద్దె బకాయిలు చెల్లించాలనీ, ఫోర్జరీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయానికి వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు.

ఇనిస్టిట్యూట్ హానరరీ ప్రెసిడెంట్ మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ,.. "ఈ వ్యవహారంలో రంజిత్ రెడ్డితో పాటు మరికొందరు ముఖ్య నాయకులు కూడా ఉన్నారు. రాజకీయ ప్రభావంతో భూమిని కబ్జా చేయాలనే కుట్ర జరుగుతోంది. మేము కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావును కలవగా, ఆయన డీసీపీ కోటిరెడ్డికి ఫోన్ చేశారు. ఆయనతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి సలహాదారు వేమ నరేందర్ రెడ్డి కూడా ఇందులో ఇన్వాల్వ్ అయ్యారని చెప్పారు" అని తెలిపారు."రంజిత్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ఎండగడతాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, సలహాదారు పేర్లు వాడుకుంటూ ప్రజలను భయపెడుతున్నాడు" అని ఆయన విమర్శించారు.

రైతు నాయకుడు అయ్యన్నగారి రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ – "రంజిత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. లియోనియో రిసార్ట్ కోసం మంచినీటి పైప్‌లైన్‌ను నిబంధనలకు విరుద్ధంగా వేసారు. రిసార్ట్ గేటెడ్ కమ్యూనిటీ కాదు. అందులో ప్రైవేట్ ఫ్లాట్లు ఉన్నప్పటికీ గేట్లు వేసి యజమానులను లోపలికి అనుమతించడం లేదు. దీనిపై త్వరలోనే ఉద్యమం లేవదీస్తాం" అని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి...

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
- కుల్కచర్ల, చౌడపూర్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06)** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ శ్రీ గురు కృప ఫంక్షన్ హాల్లో కుల్కచర్ల, చౌడపూర్ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ప్రభుత్వ మోసాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం నిరంతర శ్రామికుడిగా పనిచేయాలని సూచించారు. గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు.



కాంగ్రెస్ బాకీ పత్రికను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, మండల నాయకులు



అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, చౌడాపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల నాయకులు కే.బి రాజు, రాజప్ప, మాలే కృష్ణ య్య గౌడ్, సారా శ్రీనివాస్, గుండుమల్ల నర్సింహులు, లక్ష్మయ్య, రాజశేఖర్ గౌడ్, శంకర్ నాయక్, సునంద, కొండయ్య, నర్సింలు, వెంకట్, జనార్దన్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శభాష్... ఎస్ఐ విఠల్ రెడ్డి....

- విధి నిర్వహణలో మానవత్వం చాటుకున్న ఎస్ఐ
- వాగులో నుంచి మృతదేహం వెలికితీత



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):** వికారాబాద్ జిల్లా యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి విధి నిర్వహణలో మానవత్వం చాటుకుని గ్రేట్ అనిపించుకున్నారు. వాగులో గల్లంతు అయిన యువకుని మృతదేహాన్ని వెలికి తీసి ధీరత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే.. యాలాల మండలంలోని విశ్వనాథ్ పూర్ గ్రామ సమీపంలోని కాక్రవేణిలో ఆదివారం ఓ యువకుడు గల్లంతు అయ్యాడు. మృతదేహం కోసం గాలించినా ఫలితం లేకుండా పోయింది. సోమవారం ఉదయం వాగులో యువకుడి మృతదేహం తేలియాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న ఎస్ఐ విఠల్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తానే స్వయంగా వాగులోకి దిగారు. యువకుడి మృతదేహానికి తాళ్లు కట్టి.. ఒడ్డుకు స్వయంగా లాగుకుంటూ వచ్చారు. ఈ దృశ్యాలు స్థానికులు గమనించి ఆన్ డ్యూటీలో ఎస్ఐ అందిస్తున్న సేవలు, మానవత్వానికి ఫిదా అయ్యారు. ఎస్ఐ విఠల్ రెడ్డి మృదేహాన్ని బయటకు తీసుకవచ్చేందుకు అందించిన సాయానికి అభినందనలు తెలిపారు. మరోవైపు వాగులో గల్లంతు అయి మృతి చెందిన యువకుడు యాలాల మండల కేంద్రానికి పట్టా ఫకీరప్ప (17) గా గుర్తించారు. పట్టా పకీరప్ప శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఇంట్లోకి కట్టెలు తీసుకువస్తానని చెప్పి వెళ్లాడు. ఇంట్లోంచి వెళ్లిన ఫకీరప్ప ఇంటికి రాకపోవడంతో తల్లి నర్సమ్మ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కాగా సోమవారం ఉదయం విశ్వనాథ్పూర్ వాగులో ఫకీరప్ప శవమై తేలడంతో వాగులోంచి శవాన్ని వెలికితీసి ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

## విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు

### జీ.సురేశ్‌కుమార్, సీపీఐ నియోజకవర్గ నాయకుడు



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 6):** కొడంగల్‌కు మంజూరైన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్‌లో సమీకృత గురుకులాలను లగచర్ల, హకీంపేట్‌కు తరలించొద్దని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అప్పాయిపల్లిలో మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్‌లో సమీకృత గురుకులాల నిర్మాణానికి భూమి పూజలు చేసినా...ఇతర ప్రాంతాలకు తరలించడంలో ఆంతార్యం ఏంటో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ప్రభుత్వం విద్యాసంస్థలను మంజూర్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# మూడు చింతలపల్లి మున్సిపాలిటీ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా దోసకాయల వెంకటేష్

**శామీర్ పేట,మేజర్ న్యూస్, (అక్టోబర్06):** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉద్దె మర్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ మున్నూరు కాపు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉద్దె మర్రి నర్సింహా రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అందరితో సమన్వయము చేసుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఆర్టీఏ మెంబెర్ భీమిడి జైపాల్ రెడ్డి,నేమురి విష్ణు గౌడ్, దుర్గం ప్రవీణ్ యాదవ్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్‌లో ఎలివేట్ ఫ్యూషన్ కిక్ బాక్సింగ్ ప్రారంభం

**"చిన్నారుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందించే దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలివేట్ ఫ్యూషన్ కిక్ బాక్సింగ్ ఏరినా కోచింగ్ సెంటర్ ను మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారుల దశ నుంచే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి ప్రత్యేక నైపుణ్యాలు అలవాటు చేయడం ఎంతో అవసరం అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడల వైపు దారి చూపి ప్రోత్సహించాలి అని సూచించారు. మన ప్రాంతంలో కిక్ బాక్సింగ్ కోచింగ్ సెంటర్ ప్రారంభమవడం యజమాన్యానికి అభినందనీయం అని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా సదుపాయాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సినీనటులు విజయ రామరాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, కిక్ బాక్సింగ్ ట్రైనర్ ఆనంద్, నిర్వాహకులు టి.శివకుమార్, గిరి ముదిరాజ్, నయన చారి తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్ పేట్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06): ఓటు హక్కు పవిత్ర హక్కు. దానిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ గౌడ్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం బడంగ్ పేట్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అపహాస్యం చేస్తూ, అక్రమంగా ఓటు చోరీకి పాల్పడుతున్న బీజేపీ ధోరణులను ప్రజలు ఎదుర్కోవాలి అన్నారు. ఓటు హక్కు మన ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం, దాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పలువురు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ రెలెంట్లెస్ పోరాటం ఫలితంగా బీహార్‌లో ఎన్నికల కమిషన్ ఇప్పటికే మార్పులు చేర్పులు చేపట్టిందన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టం చేసే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన సంతకాల సేకరణ చేపట్టాలి అని సూచించారు.

అలాగే, ప్రతి డివిజన్ అధ్యక్షుడు కనీసం 100 సంతకాల కంటే తక్కువ కాకుండా ఓటు చోరీ వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్, బంగారి అశోక్, పెద్దబావి బాబు, ఇక్కే శ్రీనివాస్, మసూద్, గిరి ముదిరాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ మిత్రునికి అండగా నిలిచిన క్లాస్‌మేట్స్

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 06) తమతో పాటు చదువుకున్న మిత్రుడు రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతనికి క్లాస్‌మేట్స్ అందరు కలిసి ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్‌లో చదువుకున్న మీనమోనిపల్లికి చెందిన తమ మిత్రుడు ఎ.బాల్‌రాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతనికి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న కొంత మంది క్లాస్‌మేట్స్ తమ వంతు సహాయంగా రూ.15 వేలు అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లాస్‌మేట్స్ బాల్‌రాజ్, రొల్లు శ్రీనివాస్‌గౌడ్, సురేష్, చంద్రశేఖర్, అంజయ్య, శేఖర్‌యాదవ్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



## చేగీ రెడ్డి ఘనపూర్‌లో 18 నెలల పాప సంపులో పడీ మృతి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆక్టో బర్:6): మండల పరిధిలోని చే ఘి రెడ్డి ఘనపూర్ లో సంపులో పడీ చిన్నారి మృతి . చౌదరి గూడెం మండల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం నాడు దాదాపు 3:30 గంటల సమయంలో గ్రామ సమీపంలో గల సంపులో పడీ మృతి చెందిన ట్టు ఎస్ ఐ విజయ్ తెలిపారు. మృతురాలి తల్లి పసుల దన్సిక అమే పెద్ద కుమార్తె ను చౌదరి గూడెం ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకొని పోయినట్టు అమే పి ర్యదు లో పేర్కొన్నట్టు తెలిపారు. అమే తిరిగి ఇంటికి వచ్చిన తరువాత చూస్తే చిన్న కూతురు కనబడుట లేదు అని ఊరంతా వేతికినట్టు ఎక్కడ అగుపడలేదు. తీరా గ్రామ సమీపంలో నీ వాటర్ సంపులో పడీ మృతి చెందిన ట్టు ఎస్ ఐ. విజయ్ తెలిపారు. మృతురాలి తల్లి ధన్సిక పి ర్యధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## గ్రామ గ్రామాన ఓటు చోరీపై కాంగ్రెస్ సంతకాల సేకరణ



కందుకూరు, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 06):ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఓటు చోరీ కి వ్యతిరేకంగా సోమవారం కందుకూరు మండలం వ్యాప్తంగా ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సబావాత్ కృష్ణా నాయక్ లు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న సామాన్య ప్రజల ఓటు తొలగించి వారి స్థానంలో దొంగ ఓట్లను సృష్టించి తప్పుడు దారిలో అధికారంలోకి వచ్చి ఈరోజు దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలలో ఓటు చోరికి పాల్పడి అధికారాన్ని చెలాయిస్తుందని ఈ పద్ధతి సరికాదని ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ మీడియా సమక్షంలో చోరీ జరిగిందని నిజనిర్ధారణ చేసినా కూడా ఎలక్షన్ కమిషన్ ఎటువంటి స్పందన లేకుండా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఓటు చోరీ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి ఇకపై ఓటు చోరీ జరగకుండా సంతకాలు సేకరించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సరికొండ మల్లేష్, రాణా ప్రతాపరెడ్డి, సయ్యద్ అజీజ్ , సరికొండ జగన్ , చిర్ర సాయిలు , ఎగ్గిడి జగదీష్ , వినోద్ చారి , బుక్క పాండురంగారెడ్డి,కందుకూరు మండలం లోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందెల శ్రీరాములు హౌస్ అరెస్ట్

- "సుల్తాన్‌పూర్‌లో మదర్సా వివాదం ఉద్రిక్తతకు దారి
- ఒక వర్గం మెప్పుకోసం అధికార యంత్రాంగం పనిచేస్తోంది" "శ్రీరాములు
- హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం.. హెచ్చరిక"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్‌పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాపై చర్యలు తీసుకోవాలని కొంత కాలంగా పోరాటం కొనసాగిస్తున్న బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు ను పోలీసులు సోమవారం ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. సుల్తాన్‌పూర్ గ్రామంలోని బొడ్రాయిపై ఒక వర్గానికి చెందిన వ్యక్తులు కారు ఎక్కించడం పట్ల నిరసనగా సోమవారం ధర్నా నిర్వహించనున్నట్లు శ్రీరాములు ముందుగా ప్రకటించడంతో, ఉదయాన్నే బాలాపూర్ సీఐ సుధాకర్, ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు ఆయన నివాసాన్ని చుట్టుముట్టి హౌస్ అరెస్ట్ చేశారు.

ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. మూడు నెలల క్రితమే అక్రమంగా నడుస్తున్న మదర్సాపై చర్యలు తీసుకోవాలని గ్రామంలో ధర్నా నిర్వహించాం. కానీ అధికారులు, పోలీసు యంత్రాంగం ఒక వర్గం మెప్పుకోసం కళ్లుమూసుకుని వ్యవహరిస్తోందన్నారు. హిందువులకు అన్యాయం జరుగుతోందిని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఆయన హెచ్చరిస్తూ, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించితే సహించమన్నారు. ఈ శుక్రవారం వరకు సమస్యను పరిష్కరించకపోతే హిందూ సంఘాలతో కలిసి మదర్సాను ముట్టడిస్తాం" అని స్పష్టం చేశారు. స్థానికంగా ఈ పరిణామంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచేందుకు గ్రామంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఆమనగల్లు బిఆర్ఎస్ జడ్పిటిసి అభ్యర్థిగా అర్జున్ రావు !



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06) ఆమనగల్లు బిఆర్ఎస్ జెడ్పిటిసి అభ్యర్థిగా మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు కు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ మేరకు ఆయన మండలంలోని ముఖ్య నాయకులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై అర్జున్ రావు ను వివరణ కోరగా తనకు జడ్పిటిసి అభ్యర్థిగా పార్టీ అధిష్టానం అవకాశం ఇచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. టికెట్ కోసం ఇప్పటికే పార్టీ నాయకులను కలిసి అధిష్టానానికి దరఖాస్తు చేసినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైనందున మండలంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పవనాలు ఉన్నాయని, స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతోంది : "బీజేపీ కొలన్ శంకర్ రెడ్డి**

**పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కొత్తగా ఆర్టీసీ చార్జీల పెంపు భారం మోపిందని బీజేపీ తీవ్రంగా విమర్శించి, పెరిగిన చార్జీల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేసి ఇప్పుడు భారాలు మోపడం దారుణం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలి అని కొలన్ శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకవైపు పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు ఆర్టీసీ చార్జీల పెంపు ప్రజలపై మరింత భారం మోపుతోంది, ఇది ప్రజావ్యతిరేక నిర్ణయం అన్నారు. దీన్ని తక్షణమే రద్దు చేయకపోతే బీజేపీ తీవ్ర ప్రజా ఉద్యమాలకు దిగుతుంది అని ఆయన హెచ్చరించారు.

# రైతులను పోలీస్ స్టేషన్‌లో పెట్టడం దుర్మార్గం...

- వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్
- RRR రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):** తమకు జరుగుతున్న అన్యాయాన్ని తెలిపేందుకు వెళుతున్న రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టడం దుర్మార్గం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.అక్రమంగా అరెస్టు చేసి నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించిన RRR (రీజనల్ రింగ్ రోడ్) బాధిత రైతులను ఆయన పరామర్శించారు. అక్రమంగా అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని (ఫోన్లో) కోరారు.

మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో ఫోన్‌లో మాట్లడించి రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇందారెడ్డిని కలవడానికి వెళ్తున్న రైతులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు వారి ప్రజాప్రతినిధులను కలిసి, తమ బాధలు వివరించుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందన్నారు. రైతుల నిర్బంధాలతో భూసేకరణ చేయడం తగదని ఆయన విమర్శించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని తప్పులతో జీవోలు జారీ చేసి, రైతులను అక్రమంగా అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే...? అని ప్రశ్నించారు.RRR (రీజనల్ రింగ్ రోడ్) భూసేకరణ అంశంలో రేవంత్ రెడ్డి సొంత అజెండతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒరిజినల్ అలైన్‌మెంట్ ప్రకారం మరియు రైతుల పూర్తి అంగీకారంతో మాత్రమే భూ సేకరణ జరపాలని తెలిపారు. RRR విషయంలో రైతుల హక్కులను కాలరాస్తూ ఇష్టానుసారంగా భూములు లాక్కుంటామంటే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల చేతులకు బేడీలు వేయడం, ఇది అన్యాయమని రైతుల పక్షాన నిలబడి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను సైతం అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని ఆరోపించారు.

ప్రజల పట్ల ఇంత కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఈ రాక్షస ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యూ ఐ డి సి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, నాయకులు భరత్ రెడ్డి, విజయ్ లతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు చించల్పేట్, చిట్టి గిద్ద గ్రామ రైతులుపాల్గొన్నారు.

# రాంపల్లి దాయర ప్రభుత్వ భూమిపై అక్రమంగా రహదారి

- సర్వే నంబర్ 618లో కెఎల్‌ఆర్ ఇండస్ట్రియల్ సొసైటీ సభ్యుల ఆక్రమణ పోలీసులకు కేసు నమోదు చేయమని కీసర తహసీల్దార్ ఆదేశం





రాంపల్లి దాయర ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 618లో అక్రమంగా వేసిన రోడ్డు..

**కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్,06):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లి దాయర గ్రామ ప్రభుత్వ భూమిలో అక్రమంగా సీసీ రోడ్డు వేసిన ఘటన వెలుగుచూసింది. ఈ భూమి ఆక్రమణలో కెఎల్‌ఆర్ ఇండస్ట్రియల్ సొసైటీకి చెందిన చింతం శంకర్‌రెడ్డి మరియు ఇతరులు ప్రమేయం ఉన్నారని అధికారిక నివేదికలో తేలింది. ఈ నేపథ్యంలో కీసర తహసీల్దార్‌యు. అశోక్ కుమార్ స్థానిక పోలీసులకు లేఖ (Lr.No. B/704/2025, తేదీ: 17.09. 2025) పంపి, ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. కీసర మండల గిరిదావర్(రెవెన్యూ ఇన్స్పెక్టర్) సమర్పించిన నివేదిక ప్రకారం, ఆయన రాంపల్లి దాయర గ్రామ సర్వే నంబర్ 618ను పరిశీలించగా, సుమారు 0.10 నుండి 0.11 ఎకరాల మేర (సుమారు 305 అడుగుల పొడవు, 45 అడుగుల వెడల్పు) ప్రభుత్వ భూమిలో సీసీ రోడ్డు వేయబడిందని తేల్చారు. ఈ రహదారిని కెఎల్‌ఆర్ ఇండస్ట్రియల్ సొసైటీ తరఫున చింతం శంకర్‌రెడ్డి తదితరులు ఏర్పాటు చేసినట్లు నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా రహదారి వేయడం, భూమి ఆక్రమించడం స్పష్టమైన చట్ట విరుద్ధ చర్యగా పరిగణిస్తూ తహసీల్దార్ పోలీసులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తహసీల్దార్ లేఖలో ఈ విదంగా పేర్కొంటూ,.. "రాంపల్లి దాయర గ్రామ సర్వే నంబర్ 618లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి సీసీ రోడ్డు వేసిన చింతం శంకర్‌రెడ్డి మరియు ఇతరులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. ఎఫ్ఐఆర్ కాపీని రెవెన్యూ కార్యాలయానికి పంపించాలి," అని పేర్కొన్నారు.

ఈ లేఖతో రాంపల్లి దాయరలో సాగుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. రెవెన్యూ శాఖ భూమి పరిరక్షణలో సీరియస్‌గా వ్యవహరిస్తోందని అధికారులు తెలిపారు.కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అలియా బాద్ మున్సిపాలిటీ నూతన కాంగ్రెస్ అధ్యక్షులుగా తుంకి రమేష్



శామీర్ పేట,మేజర్ న్యూస్ (అక్టోబర్, 06):

మేడ్చల్ జిల్లా అలియా బాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా తుంకి రమేష్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేశారు.

సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ, నా పైన నమ్మకంతో నన్ను అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, కాంగ్రెస్ నాయకులు నేమూరి విష్ణు గౌడ్, తుంకి బిక్షపతి, ముద్దం సంజీవ రెడ్డి,ఎళ్ల మల్లేష్,బండి రామ్ రెడ్డి, కోదూరి నర్మద, భూమి రెడ్డి, నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, ముని కొండ నవీన్, నాటకారి వెంకటయ్య, వల్లపు మహేష్, తుంకి స్వామి, కుడుముల వెంకటేష్, వజ్జల బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 6) : వరంగల్ ఎనుమాములకు చెందిన గణేష్ అనే నిరుపేద విద్యార్థి మెడికల్ సీటు సాధించినప్పటికీ కళాశాల ఫీజు కట్టేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న యంనంపేట్‌కు చెందిన సామాజిక కార్యకర్త పత్తెపు రంజిత్ కుమార్ ముందుకు వచ్చారు. గణేష్‌కు పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన గణేష్ పట్టుదలతో చదివి, ఎటువంటి కోచింగ్ లేకుండా ఎంబిబిఎస్ సీటు సాధించాడు. అయితే కళాశాల ఫీజుగా రూ.1.50 లక్షలు చెల్లించాల్సి ఉండటంతో సీటు రద్దు అయ్యే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని ఆన్‌లైన్‌లో ప్రచురించిన ప్రకటన ద్వారా తెలుసుకున్న రంజిత్ వెంటనే స్పందించి తన వంతు సహాయం చేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభావంతులైన కానీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు దాతలు అండగా నిలవాలని అన్నారు. గణేష్‌కు ప్రకటన చూసి సహాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# సీసీఐ యజమాన్యం కాంట్రాక్టర్ ద్వారా వితంతువు భార్యకు ఉద్యోగం కల్పిస్తాం....

- మృతుడు కాజా మియా భార్యకు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తాం
- సిసిఐ యజమాన్యం వెల్లడి



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 06):తాండూరు మండలం కరెంట్ కోట్ గ్రామంలో వెలిసిన సీసీఐ కర్మాగారంలో కాంట్రాక్టర్ M/S పీకే అండ్ సన్స్ సంస్థ కాంటాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మర్పల్లి కాజా మియా (మృతుడు) ప్యాకింగ్ ప్లాంట్‌లో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో అక్టోబర్ ఐదు అర్ధరాత్రి 11 గంటల 30 నిమిషాలకు పక్షపాతం రావడంతో హుటాహుటిన హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. దీనితో కెపి అండ్ సన్స్ కాంట్రాక్టర్ ద్వారా మృతి చెందిన కాజా మీయ కుటుంబానికి 50వేల రూపాయలు అందించడంతో పాటు వారి యొక్క భార్య కాంటాక్ట్ దగ్గర ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని సీసీ కంపెనీ యజమాన్యం తెల్పటంతో కంపెనీ ముందు ధర్నాను విరమించుకొని వెళ్లిపోయారు.

# విద్యాసంస్థల తరలింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు6):** కొడంగల్‌కు కేటాయించిన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, సమీకృత గురుకులాలు లగచర్లకు తరలిస్తున్నారని వస్తున్న వార్తలపై ప్రభుత్వం, అధికారులు స్పష్టత ఇవ్వాలని అప్పాయిపల్లి సర్వే నెం.19 రైతులు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యాసంస్థల ఏర్పాటుకు భూములు సేకరించి భూమి పూజలు చేసినా... ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదన్నారు.



ఎరన్‌పల్లి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు

విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే పెద్ద ఎత్తున మరో ఉద్యమానికి సిద్ధం అవుతామన్నారు. ఇప్పటికే కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన బస్ డీపో, పాల్‌టెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలను కోస్గిలో కేటాయించారన్నారు. ఇప్పుడు కళాశాలలు, గురుకులాలను లగచర్ల, హకీంపేట్‌కు తరలిస్తామంటే ఊరుకునేది లేదన్నారు.